ఆది వారం
17-12-2023
సంపుటి - 08,
సంచిక - 409
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# వాడీవేడీగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

## గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం

విద్యుత్ పై పచ్చి అబద్ధాలు
విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ అనేది అబద్ధం
తెలంగాణ పదో స్థానంలో ఉందని కేంద్రం చెప్పింది
రైతుల ఆదాయంలో తెలంగాణ 25వ స్థానంలో ఉంది
మా పార్టీ, మా ఇష్టం అనేది చెల్లదు
ప్రజాస్వామ్యంలో ఎక్కువకాలం నడవదు
ప్రగతిభవన్ గడీలు బద్దలు కొట్టాం
బద్దలు కొట్టాక ప్రజలు భారీగా తరలివస్తున్నారు
గతంలో ప్రగతిభవన్‌లోకి హెూంమంత్రికి కూడా ప్రవేశంలేదు
అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ అనేది పచ్చి అబద్ధమని సీఎం రేవంత్ రెడ్డి పలికారు. విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ పదో స్థానంలో ఉందని కేంద్రం చెప్పినట్లు పునరుద్ఘాటించారు. కోటి ఎకరాలకు కాల్వల ద్వారా నీరు ఇస్తే, పంపుసెట్ల సంఖ్య ఇంకా ఎందుకు పెరిగిందని నిలదీశారు. 2014లో పంపుసెట్ల సంఖ్య 19 లక్షలు ఉంటే ఇవాళ 29 లక్షలు ఉన్నాయని తెలిపారు. రైతుల ఆదాయంలో తెలంగాణ 25వ స్థానంలో ఉందని, గత పదేళ్లలో 8 వేలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సీఆర్ నివేదిక చెప్పినట్లు రేవంత్ గుర్తుచేశారు. రైతుబీమా కింద 1.21 లక్షల మంది రైతులకు పరిహారం ఇచ్చారని, పంటల బీమా పథకం అమలు చేసి ఉంటే ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావని విచారం వ్యక్తం చేశారు. రైతు పంటలకు, రైతు జీవితానికి బీమా, ధీమా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. రైతు బతికి ఉన్నప్పుడు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం చనిపోయాక రూ.5 లక్షలు ఇచ్చిందని విమర్శించారు. వరి వేస్తే, ఉరే అని చెప్పిన కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో 150 ఎకరాల్లో వరి వేశారని తెలిపారు. కేసీఆర్ ఫామ్‌హౌస్?లో పండిన వడ్లను క్వింటాల్‌కు రూ.4,250 చొప్పున అమ్ముకున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం సభలో నిరసన తెలిపినందుకు ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్నే రద్దు చేసిందని రేవంత్ గుర్తుచేశారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించామన్నారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని సభాముఖంగా రేవంత్ వివరించారు. అమరవీరుల కుటుంబీకులను ఎప్పుడైనా ప్రగతిభవన్‌లోకి పిలిపించుకున్నారా, ఉద్యమంలో బిడ్డలను కోల్పోయిన వారి కుటుంబాలను ఎప్పుడైనా ఆదుకున్నారా అని బీఆర్ఎస్ పార్టీపై ప్రశ్నల వర్షం కురిపించారు. తన కుటుంబంలోని కుమారుడు, కుమార్తె, బంధువులకు మాత్రం పదవులు ఇచ్చుకున్నారు కానీ తెలంగాణ రాష్ట్రం కోసం డీఎస్పీ ఉద్యోగం వదులుకున్న నళినికి ఏమీ న్యాయం చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయలేదని విమర్శించారు. ధర్నాచౌక్ ఎత్తివేసి తెలంగాణ ప్రజలు ధర్నా చేసుకునే అవకాశం లేకుండా చేశారని రేవంత్ దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు తాము మళ్లీ ధర్నాచౌక్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. కావాలనుకుంటే ఇప్పుడు కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ధర్నాచౌక్‌లో ధర్నా 3వ పేజీలో...

# 18న హైదరాబాద్ కు రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్,డిసెంబర్16(సమ సమాజం):** శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన నేపథ్యంలో అధికారులు కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. హకీంపేట్ విమానాశ్రయం నుంచి బొల్లారం రాష్ట్రపతి నిలయం, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వరకూ కాన్వాయ్‌తో రిహార్సల్ నిర్వహించారు. ఈ నెల18 నుంచి 23 వరుకూ హైదరాబాద్ నుంచి అధికారిక కార్యక్రమాలు కొనసాగించాలని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తెలిపారు. ఐదు రోజుల పాటు రాష్ట్రపతి హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. ఈ నెల 23న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఢిల్లీకి వెళ్ళనున్నారు.

# అసెంబ్లీలో మరోమారు పోతిరెడ్డిపాడు పొగ

ఆనాడు హారతులు పట్టారన్న మంత్రి కెటిఆర్
ఎదుర్కొన్నదే మా నాయకుడు పిజెఆర్ అన్న సిఎం రేవంత్
వైఎస్‌తో విభేదించే బయటకు వచ్చామన్న హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో తెలంగాణ అసెంబ్లీలో తీవ్ర చర్చ జరిగింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఈ అంశాన్ని కేటీఆర్ లేవనెత్తారు. గత పాలకుల గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులకు అప్పట్లో జరిగిన తప్పులు గుర్తు చేస్తున్నామని అన్నారు. పోతిరెడ్డిపాడు విషయంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అన్యాయం చేస్తుంటే అడగాల్సిన వాళ్లంతా హారతులు పట్టి సత్కారాలు చేశారని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్లను ఇక్కడ సభలో కీర్తిస్తూ బానిసలకు బానిసలుగా మిగులుతున్నారని శ్రీశ్రీ కవితను చదవి వినిపించారు. కేటీఆర్ 3వ పేజీలో...

# తెలంగాణను అప్పలకుప్పగా చేశారు

మిగులు బడ్జెట్‌తో ఇస్తే ఐదులక్షల కోట్ల అప్పు పెట్టారు



కెటిఆర్ వ్యాఖ్యలపై డిప్యూటి సిఎం భట్టి ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో గత 50 ఏళ్ల పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. 55 ఏళ్లు ఏం చేశారని మమ్మల్ని అంటున్నారు. అది బాగాలేదనే తెలంగాణ తెచ్చుకున్నాం. మిగులు బ్జడెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని మీ చేతిలో పెట్టాము. ఐదు లక్షల కోట్లతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. సంపదతో కూడిన తెలంగాణను విధ్వంసం చేశారని అంటూ భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు విధ్వంసం జరిగింది అంటున్నారు. మరి 50 ఏళ్ల విధ్వంసం గురించి మాట్లాడొద్దా. తాగునీరు సాగునీరు విద్యుత్ ఇవ్వలేని అసమర్థులు. మొదటి రోజే ఇంత భయపడితే ఎలా. మూడు నెలలు సమయమిస్తే కచ్చితంగా అట్టర్ ఎ÷–లాప్ అవుతుంది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలదని అంటూ కేటీఆర్ విరుచుకుపడ్డారు.

# కాంగ్రెస్ 50 ఏళ్ల పాలన అంటూ కెటిఆర్ విమర్శలు

➢ఘాటుగా తిప్పికొట్టిన సిఎం రేవంత్ రెడ్డి
➢కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదంటూ కౌంటర్




- ♦దివాళాకోరు రాజకీయాలు
- ♦రాష్ట్రం దివాళా తీయలేదు
- ♦ఢిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారు
- ♦గడిచిన పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి
- ♦గవర్నర్ ప్రసంగంలో సత్యదూరమైన మాటలు
- ♦అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన బీఆర్ఎస్
- ♦గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు
- ♦ఇందిరమ్మ రాజ్యంలో గంజి కేంద్రాల దుస్థితి
- ♦గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేదు
- ♦ఎక్కడ చూసినా మంచినీటి సమస్యలు ఉండేవి
- ♦శాసనసభ సమావేశాల్లో కేటీఆర్?
- ♦గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ' చర్చ

4వ పేజీలో...

# దేశంలో మరోసారి కోవిడ్ కలకలం

కేరళలో కొత్తగా వెలుగులోకి కోవిడ్ సబ్‌వేరియంట్



**కేరళ, డిసెంబర్ 16 (సమ సమాజం)** దేశంలో మరోసారి కోవిడ్ కేసుల్లో పెరుగుదల కనపిస్తోంది. తాజాగా కేరళలో కొత్తగా కోవిడ్ సబ్‌వేరియంట్ వెలుగులోకి వచ్చింది. జేఎన్1సబ్‌వేరియంట్‌ని కనుగొన్నారు.చైనాలో కేసులకు కారణమవుతున్న ఈ వేరియంట్‌ని తొలిసారిగా కేరళలో గుర్తించారు. సబ్‌వేరియంట్, BA.2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. మొదటిసారిగా సెప్టెంబర్ 2023లో 3వ పేజీలో...

# అయోధ్యకు వెయ్యికి పైగా ప్రత్యేక రైళ్లు



3వ పేజీలో...

# అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయండి

## కేరళ సీఎంకు కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** కేరళలోని శబరిమల అయ్యప్పస్వామి క్షేత్రంలో కనీస ఏర్పాట్ల లేమి కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో.. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కేరళ ముఖ్యమంతి పినరయి విజయన్‌కు లేఖ రాశారు. శబరిమలలో అయ్యప్పస్వాములకు కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో కేంద్రప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయ్యప్పస్వామి భక్తులు 40 3వ పేజీలో...

# మోడీ ఛరిష్మా ముందు కాంగ్రెస్ నిలవగలదా !

పార్లమెంట్ ఎన్నికలకు ఇక ఎంతో దూరం లేదు. ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్టాకమమైనవి. ఎందుకంటే ఉత్తరాదిలో కాంగ్రెస్ మెల్లగా ఊడ్చి పెట్టుకుని పోతోంది. మొన్నటికి మొన్న మూడు రాష్ట్రాల్లో ఓటమి పాలయ్యింది. ఈ ఫలితాల తరవాత ఇండియా కూటమిపై అనుమానాలు మొదలయ్యాయి. మరోవైపు ఈ ఫలితాలతో మోడీ మరోమారు తన విశ్వపాన్ని చూపారు. దేశంలో ఇప్పుడు మోడీని ఢీకొనడమెలా అన్న సందిగ్ధంలో విపక్షాలు తప్పటడుగులు వేస్తున్నాయి. సంస్థాగత పటిష్టత, అపారమైన ఆర్థిక వనరులు, సైద్ధాంతిక స్పష్టత అనేవి ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించడంలో బీజేపీకి ఎనలేని స్థాయిలో తోడ్పడింది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో నిబద్ధుల యిన కార్యకర్తలు సైతం పెద్ద సంఖ్యలో ఉండడం బిజెపికి కలసి వస్తోంది. అదే ఇటీవలి మూడు రాష్ట్రాల్లో గెలుపునకు తోడ్పడింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నా స్వయంకృతం వల్ల పోగొట్టు కుంది. అయితే సంస్థాగతం గా బిజెపి బలంగా ఉండడం, మోడీ ఆకర్శణ కారణంగా కాంగ్రెస్‌కు పదేళ్లుగా గడ్డుపరిస్థితిని ఎదుర్కొం టోంది. ప్రధానంగా నాయకత్వ సమస్య కూడా కాంగ్రెస్‌ను కునరాలిల్ల చేస్తోంది. ఈ క్రమంలో రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని ఎలా ఢీకొంటారన్నదానికి స్పష్టత లేదు. కాంగ్రెస్‌లోనే అలాంటి ధైర్యం ఉన్న నేతలు లేరు. అలాగే ధైర్యంగా ముందుకు వెళ్లేలా పటిష్ట నాయకత్వం లేదు. పటిష్ట మైన కార్యకర్తల బలం ఉండడం, సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్లతో నిరంతర సంబంధాలను కలిగి ఉండడం బిజెపికి కలసి వస్తోంది. కార్యకర్తల బలిమితో సమాజంలోని అట్టడుగుస్థాయి ఓటర్లతో కూడా బీజేపీ పటిష్ఠ సంబంధాలను కలిగివుంది. బలమైన పునాది ఉన్నందువల్ల కొన్ని ప్రాంతీయ పార్టీలకు కూడా కార్యకర్తల బలం అపారంగా ఉండడం వల్లే ప్రజల్లో నిలదొక్కుకుని ఆయా రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగు తున్నాయి. ఇటీవలి కాలంలో కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం బలహీనపడడంతో అంతర్గత వివాదాల కారణం గా అనేకులు పార్టీని వీడారు. అలా గులాంనబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు బయటకు వచ్చారు. రాజస్థాన్‌లో గెహ్లోత్, పైలట్‌ల మధ్య అధికార కుమ్మలాటలను నివారించడంలో కాంగ్రెస్ అధిష్ఠానం వైఫల్యం కారణంగానే అక్కడ ఓటమి చెందింది. ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బాఘేల్, టిఎస్ సింగ్‌దేవ్‌ల మధ్య వివాదాలను పరిష్కరించడంలో కూడా కాంగ్రెస్ నాయకత్వం విఫలమయింది. అందుకు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించింది. అందుకే మూడు రాష్ట్రాల్లో గెలిచిన తరవాత బీజేపీలో మోదీ ఆరాధన మరింత పెరిగిపోయిం దనడంలో సందేహం లేదు. ఈ విజయాలు, నాయకత్వ పటిమనే బీజేపీని ప్రత్యర్థి పక్షాల కంటే భిన్నంగా నిలబెడుతున్నాయి. కొత్త ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపి అధిష్ఠానవర్గం అధికార దర్పానికి తార్కాణం కావచ్చు. పాత నాయకులను పక్కన పెట్టడం, కొత్త నేతలకు అవకాశం కల్పించడంలో అనుసరిస్తున్న పద్ధతులు ఆమోదయోగ్యమైన ఫలితాలనిస్తున్నాయి. మరీ ముఖ్యంగా హిందూత్వ స్ఫూర్తిని చక్కగా ఉపయోగించుకోవడం జరుగుతోంది. యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వశర్మ లాంటి సిఎలు బలంగా ఎదగడానికి విశేషంగా దోహదం చేశాయి. అంతేకాకుండా బీజేపీ తన నాయకత్వ శ్రేణుల్లో క్రమంగా తరం మార్పునకు సంసిద్ధమవుతున్న వైనానికి అవి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. మహా శక్తిమంతమైన బీజేపీ ఎన్నికల యంత్రాంగాన్ని నిలువరించి నిలబడం కూడా కాంగ్రెస్‌కు కష్టమే. ఎన్నికలలో పై చేయి సాధించడమనేది కాంగ్రెస్‌కు అసాధ్యంగా ఉన్నది. బీజేపీకి దీటుగా సొంత సమాంతర ఎన్నికల నిర్వహణ వ్యవస్థ లేకపోవడమేనని చెప్పి తీరాలి. ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజలను సమీకరించడంలో బీజేపీ శక్తిసామర్థ్యాలు కాంగ్రెస్‌కు అంతుచిక్కకుండా ఉన్నాయి.

ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న తీరు తెన్నులు పూర్తిగా భిన్నమైనవి. ప్రచారఘట్టం తుదిదశలో పార్టీ జాతీయనాయకుల సభలతో ఓటర్లను ఆకట్టుకునే రోజులు గతించాయి. ఓటర్లతో ఆన్‌లైన్ ద్వారాగానీ, వాట్సాప్ గ్రూపుల ద్వారాగానీ లేదా విలక్షణ పంథాను అలవర్చుకోవడం ద్వారా బంధాలను పటిష్టం చేసుకుంది. ఇప్పుడు ఎన్నికల వ్యవహారాలలో బిజెపి పటిష్టమైన విధానాన్ని పద్ధతిని కలిగివుంది. ప్రధాని మోదీ, పోలింగ్ బూత్ స్థాయి బీజేపీ కార్యకర్తలతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించ గలుగుతున్నారు. కార్యకర్తలతో నిరంతర సంస్థాగత సంబంధాలను నెరపడమెలాగో కాంగ్రెస్ నేర్చుకోవలసి ఉంది. దశాబ్ద కాలంగా మోదీ ప్రజాకర్షణ శక్తి బీజేపీకి ఒక స్పష్టమైన, సుస్థిరమైన అనుకూలతను నెల కొల్పింది. ఇందిరాగాంధీ అనంతరం అఖిల భారత స్థాయిలో తిరుగులేని నేతగా వెలుగొందుతూ తన వ్యక్తిగత ప్రభావంతో రాష్ట్రాల ఎన్నికలలో సొంత పార్టీకి గణనీయమైన విజయాలను సాధించిపెడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీయే. ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో ఆయనకు లభ్యమవుతున్న ప్రజాదరణ అనూహ్యం.మోదీ మాటను ప్రజలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నారు. ఇచ్చిన హామీలను ఆయన తప్పక నెరవేరుస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఈ కారణంగానే ఓటర్లు ఆయన పార్టీని ప్రతీ ఎన్నికలలోనూ బలపరుస్తున్నారు. బీజేపీ ప్రభుత్వాలపై, ముఖ్యంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలపై స్థానికంగా ఉన్న వ్యతిరేకతను అధిగమించేందుకు మోదీ ప్రభావం అమితంగా దోహదం చేస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా ఎదుర్కొంటుందన్నది ముఖ్యం. నాయకత్వం పటిష్టంగా లేకపోవడం, పటిష్ట కార్యకర్తల బలం లేకపోవడం వంటివన్నీ లోపాలే. వీటిని అధిగమించి ముందుకు సాగితేనే కాంగ్రెస్ ముందుకు రాగలదు. కేవలం మోడీని తిడుతూ పోతే ఎన్నికల్లో విజయం దక్కదని కాంగ్రెస్, తదితర పార్టీలు గుర్తించాలి.

# బిఆర్ఎస్ నాయకులు పాస్‌పోర్టులు సీజ్ చేయాలి

## అవినీతిలో కూరుకున్న నేతలు పారిపోయే ప్రమాదం

దేశమంతా ప్రధాని మోడీ గాలి వీస్తోంది

వచ్చేది మళ్లీ బిజెపి ప్రభుత్వమే

కరీంనగర్ సభలో పార్టీ కార్యదర్శి బండి సంజయ్



**కరీంనగర్, డిసెంబర్ 16 (సమ సమాజం):** ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే వారు దేశం విడిచిపోయే ప్రమాదం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.దేశమంతా మోదీ గాలి వీస్తోంది. 350 సీట్లతో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. శనివారం నాడు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం జరిగింది. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారు. వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టాలి. వాళ్లపై చర్యలు తీసుకోవాలి. అంతకంటే ముందే వాళ్ల పాస్ పోర్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం సీజ్ చేయాలి. లేకుంటే విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. వీరితోపాటు ఇన్ని అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారు. వాళ్ల పాస్ పోర్టును కూడా స్వాధీనం చేయాలి. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలోనూ కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుంది. ఇక బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే. బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి. అధికారంలో ఉన్నన్నాళ్లు అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలి. లేనిపక్షంలో వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఈ విషయంలో మినహాయించాలి అని బండి సంజయ్ కుమార్ కోరారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామని మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆ మాటలు అనడానికి సిగ్గుండాలని అన్నారు. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారని అన్నారు. 6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారో చెప్పాలన్నారు. ప్రభుత్వ భూములన్నీ ఎందుకు అమ్ముకున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకియ్యలేదు? నిరుద్యోగ భ్రుతి ఎందుకివ్వలేదు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు. దేశమంతా మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ గాలి వీస్తోంది. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోదీ అధికారంలోకి వస్తారని సర్వే సంస్థలు చెబుతున్నాయి. తెలంగాణలోనూ మోదీగాలి వీస్తోంది. మనకు పోటీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సోదిలో కూడా ఉండదు. మనం చేయాల్సిందల్లా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ ఇంటింటికీ తీసుకెళ్లడమే. ఈ విషయంలో కొంత వెనుకబడ్డాం? ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని బండి సంజయ్ కోరారు.

# కాంగ్రెస్‌కు జీవం పోసిందే మేము

## పదవులను తృణప్రాయంగా వదిలిన ఘనత కెసిఆర్‌ది

అసెంబ్లీ సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ జవాబు



**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** 2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందే టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఉట్టిగనే తమకు పదవులు ఇచ్చిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని హరీశ్‌రావు మండిపడ్డారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కాకుండానే హరీశ్‌రావును మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని రేవంత్ చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు వివరణ ఇచ్చారు. శాసనసభ్యుడు కాకుండా తనను మంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని సీఎం మాట్లాడారు. ఆ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత టీఆర్ఎస్ పార్టీది. చంద్రబాబు హయాంలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కని కాంగ్రెస్ పార్టీకి జీవం పోసింది కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ. ఆ రోజు ప్రణబ్ ముఖర్జీతో హిమాచల్ భవన్‌లో చర్చలు జరిగినప్పుడు వెంకటస్వామి, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, కేసీఆర్, ఆలే నరేంద్ర నేను ఆ చర్చల్లో ఉన్నాను. పొత్తుల చర్చలు జరిగినప్పుడు తప్పకుండా ఈ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తామని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నా ఇంట్లో కూర్చొని తెలంగాణ రాష్ట్రం తీసుకొని పో అని ప్రణబ్ అన్నారు. మేం పొత్తు పెట్టుకోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మీరు ఏదో గెలిస్తే మాకు పదవులు ఇవ్వలేదు. మేం కాంగ్రెస్ పార్టీకి భిక్ష పెట్టినం. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సహకరించాం అని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ కోసం కేంద్ర మంత్రి పదవిని వదులకున్న చరిత్ర కేసీఆర్‌దన్నారు. కేసీఆర్‌ను ఎంపీ చేశామని మాట్లాడుతున్నారు. ఆ రోజు పొత్తు పెట్టుకున్నప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా అధ్యక్షతన యూపీఏ సమావేశం జరిగింది. సోనియా గాంధీ కేసీఆర్‌ను కేంద్ర మంత్రి వర్గంలో చేరాలని కోరారు. కానీ కేసీఆర్ ఒక మాట చెప్పారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ అంశాన్ని పెడితేనే నేను కేబినెట్‌లో చేరుతాను అని చెప్పారు. నేను పదవుల కోసం రాలేదు.. తెలంగాణ కోసం ఢిల్లీకి వచ్చాను అని కేసీఆర్ చెప్పారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో పెట్టించి, నాటి ఉభయసభలను ఉద్దేశించి చేసిన రాష్ట్రపతి ప్రసంగంలో సంప్రదింపుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పించింది కేసీఆర్. షిప్పింగ్ పోర్ట్ ఫోలియో ఇస్తే.. డీఎంకే పార్టీ మాకు ఆ శాఖ ఇవ్వాలని, లేదంటే యూపీఏ నుంచి బయటకు పోతామని చెబితే.. ఈ పోర్ట్‌పోలియో అవసరం లేదు. నేను తెలంగాణ కోసం వచ్చానని కేంద్ర మంత్రి పదవిని కేసీఆర్ స్వచ్ఛందంగా వదులుకున్నా చరిత్ర కేసీఆర్‌ది టీఆర్ఎస్ పార్టీది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. పదవులను గడ్డి పోచల్లాగా త్యజించిన చరిత్ర ఈ దేశంలో ఎవరికైనా ఉందంటే అది కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీకి ఉంది. త్యాగాల పునాదుల మీద తెలంగాణ తెచ్చిన చరిత్ర ఉంది. మేం ఏదో పదవుల కోసం పాకులాడినం అన్నట్టు సీఎం మాట్లాడడం సరికాదు. ఆ విషయానికి వస్తే రేవంత్ రెడ్డి ఏబీవీపీలో షురువైండు.. టీఆర్ఎస్‌లో పని చేసిండు, తెలుగుదేశంలో పోయిండు, కాంగ్రెస్‌లో పోయిండు.. మరి రేపు యేడ ఉంటడో. పార్టీలు మారిన చరిత్రలు మీకున్నాయి.. కానీ మాకు అట్లాంటిది ఏం లేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# ఉత్తర్ ప్రదేశ్‌లో దళితయువతిపై సామూహిక అత్యాచారం

## బస్సులో 20 ఏళ్ల దళిత యువతిపై ఇద్దరు డ్రైవర్ల ఘాతుకం

**ఉత్తర్ ప్రదేశ్, డిసెంబర్ 16 (సమ సమాజం):** మహిళలకు రక్షణ లేకుండా పోతోంది. ఒంటరిగా కనిపిస్తే కామాంధుల చేతిలో బలైపోతున్నారు. దేశవ్యాప్తంగా ప్రతీ రోజు ఎక్కడో చోట ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. పోక్సో, ఇతర కఠిన చట్టాలు ఉన్నప్పటికీ కొందరిలో మార్పు రావడం లేదు. 2012లో యూపీఏ ప్రభుత్వ హయాంలో దేశాన్ని కదిపేసిన నిర్భయ తరహా సంఘటన మరోసారి రిపీట్ అయింది. ఉత్తర్ ప్రదేశ్ నుంచి జైపూర్ వెళ్తున్న బస్సులో 20 ఏళ్ల దళిత యువతిపై ఇద్దరు డ్రైవర్లు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. డిసెంబర్ 9-10వ తేదీ మధ్య రాత్రి యూపీ నుంచి రాజస్థాన్ లోని జైపూర్ వెళ్లే ప్రైవేట్ బస్సులో ఈ ఘటన జరిగినట్లు వెల్లడించారు. కాన్పూర్ నుంచి జైపూర్ బస్సులో బాధితురాలు క్యాబిన్‌లో కూర్చున్నట్లు పోలీసులు చెప్పారు.క్యాబిన్‌లో ఉన్న ఆరిఫ్, లలిత్ అనే ఇద్దరు డ్రైవర్‌లు ఆమెపై అత్యాచారం చేశారు. ఈ కేసులో ఆరిఫ్‌ని అరెస్ట్ చేశామని, ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నాడని కనోటా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ భగవాన్ సహాయ్ మీనా తెలిపారు. మరో నిందితుతు లలిత్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. క్యాబిన్ లోపల బాధితురాలు ఉండగా.. బస్సులో మరికొందరు ప్రయాణికులు ఉన్నారని, క్యాబిన్ లోపలి నుంచి మూసేసి ఉందని, అయితే ఘటన సమయంలో మహిళ కాపాడాలని కోరడంతో ప్రయాణికులు అప్రమత్తమయ్యారు. దీంతో వారు బస్సును ఆపేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఆరిఫ్ ప్రయాణికులకు చిక్కగా.. లలిత్ తప్పించుకున్నాడు.

# ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం

కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలి

కమిట్‌మెంట్‌తో ఇచ్చిన హామీలు అమలు చేయండి

ఇవాళ సభలో సభ్యుల చర్చ ఆరోగ్యకరంగా ఉంది..

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** 'ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం. ఈ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో చూస్తాం,'అని అనడం మంచిది కాదని, కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. పాత ప్రభుత్వం ఎందుకు విఫలమైందో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలన చేసి పని చేయాల్సి ఉంటుందన్నారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. పాత ప్రభుత్వం ఎందుకు విఫలమైందో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలన చేసి పని చేయాల్సి ఉంటుందని సూచించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా కూనంనేని పలు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 2020లో 17 రోజులు, 2023లో 11 రోజులు మాత్రమే సభ నడిచిందన్న ఆయన ఈ దఫా అసెంబ్లీని ఎక్కువ రోజులు నిర్వహించేలా చూడాలని సభను కోరారు. నిర్మాణాత్మకంగా సభలో సభ్యులు మాట్లాడాలని, వాటిలోనూ సభ్యుల మాటలు ఆరోగ్యదాయకంగా ఉండాలని కూనంనేని ఆశించారు. వ్యక్తిగత దూషణకు వెళ్లకుండా సభను పక్కదారి పట్టించకుండా మాట్లాడాలని కోరారు. అప్పుడే ప్రజా సమస్యలకు పెద్ద పీత వేయొచ్చని తన భావాన్ని వ్యక్తపరిచారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారని, జలయజ్ఞానికి నిధులు వాటంతట అవే సమకూరాయని తెలిపారు. హామీలు నెరవేర్చేందుకు డబ్బు ఇబ్బంది కాదని, కేంద్రం నుంచి రాష్ట్రానికి చాలా నిధులు రావాల్సి ఉందని' అన్నారు. దశాబ్ద కాలంపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి చాలా కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలయ్యిందని అన్నారు. ఉద్యమ పార్టీగా వచ్చిన భారత రాష్ట్ర సమితి ప్రజా స్వేచ్ఛను హరించందని కూనంనేని విమర్శించారు. భవిష్యత్తు కూడా ఇలాగే ఉండాలన్నారు. సభలో వ్యక్తిగత దూషణలు ఉండకుండా చూడాలి.. మార్షల్ కి పని చెప్పకుండా పని చేద్దామని కూనంనేని తెలిపారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అనే భావన కలిగేలా కేటీఆర్ మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. ఇది మంచిది కాదు అని తన ఉద్దేశమన్నారు. తక్కువ రోజులు కాకుండా.. ఎక్కువ రోజులు సభ జరపండి.. ఆరు గ్యారంటీల అమలు చేయండని తెలిపారు. వైఎస్ చాలా హామీలు ఇచ్చి.. అమలు చేశారని కూనంనేని సాంబశివరావు తెలిపారు. మీరు కూడా అలాగే ఇచ్చిన హామీలు అమలు చేయండని పేర్కొన్నారు. కమిట్ మెంట్ తో ప్లానింగ్ ఇచ్చిన హామీలు అమలు చేయండని అన్నారు. లక్ష కోట్లతో ప్రాజెక్టు కడితే.. 10 వేల కోట్లే ఉపయోగంలోకి వస్తున్నాయని తెలిపారు. మిగిలినవి ఎటు వెళు తున్నాయో అర్థం కాలేదు.. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం అలా కాకుండా చూడాలని తెలిపారు. మీ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదు అంటున్నారు.. ఇది మంచి పద్ధతి కాదు.. మళ్ళీ కొనడం మొదలు పెడతారా అని ప్రశ్నించారు. ఇలాంటి అతి ఉత్సాహం మాటలుపనికి రాదని అన్నారు. ప్రజల ఆలోచన పక్కదారి పెట్టె అంశం గత పదేళ్ళలో చేశారని కూనంనేని ఆరోపించారు. కొనుగోలు.. అమ్మకాలు చాలా చూశాం.. అమ్ముడు పోయిన వాళ్ళు ఒక్కడు కూడా అసెంబ్లీకి రాలేదని విమర్శించారు. ప్రజలు గమనిస్తున్నారు.. ఎమ్మెల్యేల కొనుగోలు చేసి తప్పు చేసింది టీఆర్ఎస్సేనన్నారు. దాంతో నెగిటివ్ వచ్చింది.. స్వేచ్ఛ లేకుండా పోయిందని తెలిపారు. ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చి.. 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎంత మంది ఎన్ని రోజులు హౌస్ అరెస్ట్ అయ్యారో లెక్క బయట పెట్టండని తెలిపారు. ప్రజలు పంజరం నుండి బయట పడ్డట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు.ధర్నాలు చేసే అవకాశం లేదు.. సమ్మెలు చేస్తే ఉద్యోగాలు తీసేశారని కూనంనేని తెలిపారు.

# యువగళం సభకు 6లక్షల మంది రాక

## పవన్ కళ్యాణ్ రావడం లేదన్న అచ్చన్న

**అమరావతి, డిసెంబర్ 16 (సమ సమాజం):** భోగాపురం మండలం పోలిపల్లి సమీపంలోని భూమాత లేఅవుట్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే యువగళం పాదయాత్ర ముగింపు సభకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రావడం లేదని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 20వ తేదీన పోలిపల్లి గ్రామంలో యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నారు. ఆ సభకి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ పాల్గంటారు. ఈ సభకి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది కార్యకర్తలు హాజరుకానున్నారు. ఈ సభకి 16 కమిటీలు ఏర్పాటు చేశాం. ఈ సభకి 6 లక్షలు మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. వైసీపీ కౌట్ డౌన్ ప్రారంభమైంది. వైసీపీలోని అనేకమంది టీడీపీలో చేరడానికి రెడీ అవుతున్నారు. ఇది యువగళంలో భాగంగానే జరుగుతుంది. ఈ మధ్య చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో మ్యానిఫెస్టో సిద్ధం కాకపోవడంతో ఈ సభకి పవన్ కళ్యాణ్ హాజరుకావడం లేదు. త్వరలో పూర్తి మ్యానిఫెస్టో సిద్ధమైన తర్వాత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యలో భారీ సభ నిర్వహిస్తాం. జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు ఎద్దేవ చేశారు.

# గవర్నర్ ప్రసంగంపై ధన్యావాద తీర్మానం

చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ● ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్న రామ్మోహన్

**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** చివరి రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రతిపాదించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లు ఎన్నో నిర్బంధాలకు గురి అయ్యామన్నారు. ప్రజల కోసం ఎదైనా నిరసనకు పిలుపునివ్వగానే ఇంటి ముందు పోలీసులు ఉండే వాళ్ళన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన 24 గంటల్లోనే ప్రగతి భవన్ కంచెలు తొలగించారన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇచ్చేవాళ్ళని.. తాము అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పారు. వచ్చే వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. వికారాబాద్, పరిగి సెగ్మెంట్‌లో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్‌ను ప్రారంభించలేదన్నారు. ఫార్మసిటీ రద్దు చేస్తామని.. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేస్తామని తెలిపారు. ధరణి ప్లేస్ భూమాత ఏర్పాటు చేస్తామని.. బెల్ట్ షాప్‌లను రద్దు చేస్తామన్నారు. బీసీ కుల గణన చేస్తామని.. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతంలో అభివృద్ధి కొన్ని నియోజకవర్గాలకు మాత్రమే పరిమితం అయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమ ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో భాగంగా మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మాదిరిగానే తెలంగాణ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఎందుకు ఈ విషయంలో సీరియస్‌గా వ్యవహరించలేదో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇకపై అలా వద్దని... రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా సీరియస్‌గా దృష్టి పెట్టాలని సూచించారు.

# కృష్ణా జిల్లాలో దారుణం

## ఆస్తికోసం తండ్రి దారుణ హత్య

**విజయవాడ, డిసెంబర్ 16 (సమ సమాజం):** కృష్ణా జిల్లా నాగలంక మండలంలో దారుణం చోటు చేసుకుంది. కనిపెంచిన తండ్రిని ఆస్తి కోసం కుమారుడు దారుణంగా హత్య చేశాడు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని భావదేవర పల్లిలో కూలి చేసి బతుకుతున్న బండి హరి మోహన్‌రావు భార్య కొన్నేళ్ల కిందట అనారోగ్యంతో చనిపోయింది. దీంతో అతడు కుమారుడు పవన్ కల్యాణ్ వద్ద ఉంటున్నాడు. అయితే ఆస్తి కోసం తండ్రి, కొడుకు మధ్య కొన్ని రోజులుగా వాగ్వాదం జరుగుతుంది. శుక్రవారం రాత్రి మంచం మీద పడుకున్న తండ్రిని దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహంపై డిజీల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఆవనిగడ్డ

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**కరీంనగర్, డిసెంబర్ 16 (సమ సమాజం):** కరీంనగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన కారు, లారీ అదుపుతప్పి ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లాలోని శంకరపట్నం మండలంలోని తాడికల్లు సమీపంలో శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# అయోధ్యకు వెయ్యికి పైగా ప్రత్యేక రైళ్లు



(మొదటి పేజీ తరువాయి) **అయోధ్య,డిసెంబర్16(సమ సమాజం):** శ్రీరామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్యకు వెయ్యికి పైగా ప్రత్యేక రైళ్లను నడిపేందుకు రైల్వే శాఖ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆలయ నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో గుడికి సంబంధించి పలు చిత్రాలను విడుదల చేసింది శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్?. ఆలయం ఓపెనింగ్?కు ఇంకా కొద్దిరోజులే సమయం మిగిలి ఉండటం వల్ల దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు అధికారులు. ఇప్పటికే సింహభాగం పనులు పూర్తవ్వగా మిగిలిన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ డిసెంబర్ చివరికల్లా అవి కూడా పూర్తవుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 2024 జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయిన తర్వాత జనవరి 23 నుంచి సాధారణ భక్తులకూ శ్రీరాముడి దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో అయోధ్యకు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొనే రైల్వే శాఖ వెయ్యికి పైగా రైళ్లను నడిపాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆలయ ప్రారంభం నాటి నుంచి తొలి వంద రోజుల వరకు ఈ రైళు తిరిగే అవకాశం ఉంది. కాగా, వచ్చే ఏడాది జనవరి 19 నుంచి ఈ స్పెషల్? ట్రైన్స్?ను నడపాలని రైల్వే శాఖ భావిస్తోంది. ఈ 100 రోజుల్లో దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, పుణె, కోల్?కతా, నాగ్?పుర్?, లఖ్?నవూ, జమ్మూ సహా దేశవ్యాప్తంగా ఉన్న పలు నగరాల నుంచి ఈ స్పెషల్? సర్వీసులను అందుబాటులోకి తేనున్నట్లు రైల్వే అధికారులు చెప్పారు. డిమాండ్ ఆధారంగా ఈ రైళ్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి ఛార్టెర్డ్ సర్వీసులు కూడా అందించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అయోధ్యలోని రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులను ప్రారంభిస్తున్నారు అధికారులు. ప్రతిరోజు 50వేల మంది ప్రయాణికులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగించేలా అన్ని రకాల సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య రైల్వే స్టేషన్ పనులు పూర్తి కానున్నాయి. మరోవైపు రామమందిర నిర్మాణానికి సంబంధించిన తాజా చిత్రాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్? విడుదల చేసింది. దీంతో ఆలయ నిర్మాణ పనులు ఎక్కడివరకు వచ్చాయో అంచనా వేయవచ్చని పేర్కొంది ట్రస్ట్?. అయోధ్య శ్రీరాముడి మందిర ప్రారంభోత్సవానికి ఇప్పటికే ముహూర్తం ఖరారైంది. 2024 జనవరి 22న గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. 10 రోజుల పాటు ఈ 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. ఈ మహత్కార్యానికి ప్రధాని మోదీతో పాటు 4వేల మంది సాధువులు, వివిధ రంగాలకు చెందిన 2,500 మంది వరకు ప్రముఖులు రానున్నారు.

# అసెంబ్లీలో మరోమారు పోతిరెడ్డిపాడు పొగ



(మొదటి పేజీ తరువాయి) వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. అసలు పోతిరెడ్డిపాడు విషయంలో నిజంగా దమ్ముగా పోరాడింది పీ జనార్దన్ రెడ్డి అని గుర్తు చేశారు. అప్పుడు అధికార పక్షమైన ఆయన రాజకీయ అంశాలు పట్టించుకోకుండా తెలంగాణ ప్రజల హక్కుల కోసం తిరగబడ్డారని చెప్పారు. పోతిరెడ్డిపాడు విషయంలో అన్యాయం చేయొద్దని కొట్లాడిన క్రెడిట్ పీజేఆర్‌కే దక్కుతుందన్నారు. ఆ టైంలోనే కడప జిల్లా ఇంఛార్జ్ గా నాయిని నర్సింహారెడ్డి ఉండేవారని తెలిపారు. పోతిరెడ్డిపాడు విషయంలో పీజేఆర్ మినహా పోరాటం చేసిన వాళ్లు ఎవరూ లేరని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. పోతిరెడ్డిపాడు విషయంలో సభకు సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని రికార్డులను సరిచేయాలని చెప్పుకొచ్చారు. మా నాయకులే కొట్లాడారని ఆ రోజు రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో ఉన్న మంత్రులు మాట్లాడలేదని చెప్పడం సరికాదన్నారు. దీనిపై ప్రత్యేకంగా చర్చ పెడితే అన్నింటినీ చర్చించడానికి తాము సిద్ధమన్నారు హరీష్. రికార్డులు, వీడియో ఫుటేజ్ కూడా ఉంటుంద న్నారు. రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో ఉన్న ఆరుగురు మంత్రులం 14 నెలలకే రిజైన్ చేశామని గుర్తు చేశారు. ఎందుకు రిజైన్ చేస్తున్నాం ఆరు కారణాలు చెప్పామన్నారు. అందులో మొదటి కారణం పోతిరెడ్డిపాడు అంశాన్నే ప్రస్తావించాం. పోతిరెడ్డిపాడు నుంచి అక్రమంగా నీళ్లులు ఎత్తుకుపోతున్నారని చెప్పాం. తెలంగాణకు రావాల్సిన నీళ్లను సీమకు తరలించుకుపోతున్నందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు స్పష్టం చేశాం. తెలంగాణను ముంచి పులిచింతల ప్రాజెక్టు కడుతున్నందుకు రాజీనామా చేస్తున్నాం అని వివరించాం. 610 జీవో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసినందుకు, నక్సల్స్‌ను ఫేక్ ఎన్‌కౌంటర్ చేస్తున్నందుకు రాజీనామా చేస్తున్నామని ఆనాడు వెల్లడించామన్నారు. పోతిరెడ్డిపాడు ఆపాలని తామంతా 45 రోజుల పాటు ఇదే శాసనసభలో పోడియంను చుట్టుముట్టామని గుర్తు చేశారు హరీష్. బ్జడెట్ సెషన్ మొత్తం పోరాడామన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ నేతలు చాలా మంది అప్పట్లో మంత్రులుగా ఉన్నారు వాళ్ళెవరూ నోరు ఎత్తలేదు అని తెలిపారు. 2004లో అసలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే టీఆర్ఎస్ పార్టీ అన్నారు. చంద్రబాబు హయాంలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోతే టీఆర్ఎస్ దయతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో తెలంగాణ అంశాన్ని ప్రస్తావిస్తేనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నామని వివరించారు. ఇంతలో మంత్రి శ్రీధర్‌బాబు కలుగుజేసుకొని ఇలాంటి అంశాలపై చర్చ పెట్టుకోవాలంటే చాలా సమయం ఉందని... ఇప్పుడు మాత్రం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడాలని సూచించారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను తప్పుదో పట్టించారని ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సభా రికార్డులు సరి చేయాలన్నారు. 14 నెలలకే మేము వైఎస్ కేబినెట్ నుంచి బయటకు వచ్చామన్నారు. పోతిరెడ్డిపాడు, పులిచింతల, 610జీఓ, బూటకపు ఎన్‌కౌంటర్‌లకు నిరసనగానే తాము కేబినెట్ నుంచి బయటకు వచ్చామన్నారు. ఆనాడు మంత్రులుగా ఉన్న వారు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని హరీష్ రావు విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చింది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. తాము పొత్తు పెట్టుకోవడం వల్లనే నాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ అధికారం తాము పెట్టిన బిక్ష అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజల తీర్పుతోనైనా బీఆర్ఎస్ రియలైజ్ కావాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ఇళ్లు, భూములు వచ్చాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడూ.. ఇప్పుడు అదే చెబుతున్నామన్నారు. ఆనాడు మీరు ఎన్ని సీట్లలో నిలబడ్డారు? ఎన్ని గెలిచారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వల్ల తాము గెలిచామనడం హాస్యాస్పదమని శ్రీధర్ బాబు తెలిపారు. ఆ వెంటనే హరీష్ రావు మాట్లాడుతూ.. శ్రీధర్ బాబు తనను కెలికారని.. కిరణ్ కుమార్ రెడ్డి ఒక్క రూపాయి ఇవ్వనుపో

# అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయండి


(మొదటి పేజీ తరువాయి)



రోజులపాటు చేసే ఆధ్యాత్మిక భావనతో కూడిన మండల దీక్ష ఆ తర్వాత.. శబరిమలలో కొలువైన స్వామివారిని దర్శించుకోవడం హిందూ ధర్మంపట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఏటా నవంబర్ నుంచి జనవరి మధ్యలో కోటిమందికిపైగా భక్తులు వివిధ రాష్ట్రాలనుంచి మండలదీక్షను పూర్తిచేసుకుని అయ్యప్పస్వామి దర్శనం కోసం కేరళ రాష్ట్రంలోని శబరిమలకు వస్తున్న విషయం మీకు తెలిసిందే. ప్రతిఏటా శబరిమలకు తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) నుంచి వచ్చే భక్తుల సంఖ్య 15 లక్షలకు పైగానే ఉంటుందని లేఖలో తెలిపారు. అయితే ఈసారి శబరిమలలో అయ్యప్పస్వామి సన్నిధానంలో ఏర్పాట్లు సరిగాలేని కారణంగా భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు.. భక్తుల ద్వారా, పత్రికలు, ఛానళ్లలో వస్తున్న వార్తల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఇటీవలే.. శబరిమల అయ్యప్ప సన్నిధానంలో.. దర్శనం సందర్భంగా కనీస ఏర్పాట్లులేక తొక్కిసలాటలో ఓ బాలిక చనిపోయిన విషయం తెలిసి చాలా బాధకలిగిందని లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. శబరిమలలో అయ్యప్పస్వాములకు తీవ్ర అసౌకర్యం ఎదురవుతున్న సందర్భంలో.. ప్రభుత్వం తరపున తగిన సంఖ్యలో ఉద్యోగులను, ఇతర సిబ్బందిని శబరిమలలో మోహరించి.. భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయగలరని మిమ్మల్ని కోరుతున్నాను. శబరిమలపై, భక్తుల పాదయాత్ర మార్గాల్లో.. భోజనం, నీరు, వైద్యంతో సహా స్వాములకు అవసరమైన ఇతర ఏర్పాట్లను వెంటనే చేయగలరని మనవిచేస్తున్నాను లేఖలో ప్రస్తావించారు. భక్తులకు ఏర్పాట్లు చేసే విషయంలో.. పంబానది పరిసరాలు, సన్నిధానం వరకు పాదయాత్ర, ట్రెక్కింగ్ జరిగే ప్రాంతాల్లో భక్తులకు సహాయం చేసే విషయంలో.. స్వచ్ఛంద సేవాసంస్థలను కూడా భాగస్వాములను చేసేదిశగా చొరవతీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో మీరు వీలైనంత త్వరగా.. ప్రత్యేక చొరవతీసుకుని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాగాన్ని మోహరించి అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# దేశంలో మరోసారి కోవిడ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి) అమెరికాలతో ఇది కనుగొనబడింది. ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ గుర్తించడంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన పెరుగుతోంది. COVID-19 సబ్-వేరియంట్ JN.1 కేసు డిసెంబర్ 8న కేరళలో కనుగొనబడింది. 79 ఏళ్ల మహిళ శాంపిల్లను పరీక్షించగా ఈ కొత్త వేరియంట్ ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు మానవుడి రోగ నిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇంతకముందు సింగపూర్ దేశంలో ఒక భారతీయ టూరిస్ట్‌కి కూడా JN.1 సబ్-వేరియంట్ ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిలో దీన్ని కనుగొన్నారు. ఆ తర్వాత దేశంలో మరెక్కడా కూడా ఈ వేరియంట్ కనిపించలేదు. తాజాగా కేరళలో వెలుగులోకి రావడంతో వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. కోవిడ్-19



వేరియంట్ BA.2.86కి JN.1 సబ్ వేరియంట్. ఈ వేరియంట్ ద్వారా ఇప్పటి వరకు ఆస్పత్రిలో చేరడం, తీవ్రమైన అనారోగ్యానికి గురికాలేదని INSACO+ చీఫ్, NK అరోరా చెప్పారు. దాదాపుగా ఏడు నెలల అనంతరం భారత్‌లో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయ్. ఇప్పటికే పలు పాశ్చాత్య దేశాల్లో JN.1 వ్యాప్తి పెరుగుతోంది.

# వాడీవేడీగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి) చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు: రేవంత్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కుటంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓటమి తర్వాతనైనా బీఆర్ఎస్ పార్టీలో మార్పు వస్తుందని ఆశించాను కానీ వృథానేనని రేవంత్ పలికారు. ఇప్పుడైనా శాసనసభలో ఇతరులకు అవకాశం ఇస్తారనుకున్నా కానీ అలాజరగలేదు. ఇప్పుడు కూడా ఒక కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మా పార్టీ, మా ఇష్టం అనేది ప్రజాస్వామ్యంలో ఎక్కువకాలం చెల్లదని హితవు పలికారు. ప్రగతిభవన్ గడీలు బద్దలు కొట్టాక ప్రజలు భారీగా తరలివస్తున్నారని తెలిపారు. గతంలో ప్రగతిభవన్‌లోకి హోంమంత్రికి కూడా ప్రవేశం ఉండలేని పరిస్థితి నెలకొందని వివరించారు. హోంమంత్రిని ఒక హోంగార్డు అడ్డుకుని వెనక్కి పంపించారని, ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న సైతం ప్రగతిభవన్ ముందు గంటల కొద్దీ నిలబడ్డారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రజాభవన్‌కు ప్రజలు వచ్చి విజ్ఞప్తులు ఇస్తుంటే బీఆర్ఎస్ నేతలు సహించలేకపోతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి వరకు సీఎంను కలవాలంటే మంత్రులకు కూడా అవకాశం లేదని, ఇప్పుడు ఎవరు వచ్చినా, ప్రజల సమస్యలు వినేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చారు. జలయజ్ఞానికి నిధులు వాటంతట అవే సమకూరాయని కూనంనేని తెలిపారు. హామీలు నెరవేర్చడానికి డబ్బు ఇబ్బంది కాదని, కేంద్రం నుంచి రాష్ట్రానికి చాలా నిధులు రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే 2 హామీలు నెరవేర్చారు. ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నామన్నారు. ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమన్న కూనంనేని, ఈ ప్రభుత్వం ఎన్నిరోజులు ఉంటుందో చూస్తామనడం మంచిదికాదని అన్నారు. కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలని కోర్షారు. పాత ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయిందో కాంగ్రెస్ చెక్ చేసుకొని పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ ఓడిపోడానికి చాలా కారణాలు ఉన్నాయని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్లే ఆ పార్టీ ఓడిపోయిందని తెలిపారు. ఉద్యమ పార్టీగా వచ్చిన బీఆర్ఎస్ స్వేచ్ఛను హరించిందని కూనంనేని పలికారు. మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తే ప్రభుత్వానికి సహకరిస్తామని అక్బరుద్దీన్ అన్నారు. అప్పట్లో ముస్లింల అభివృద్ధికి కృషి చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి మద్దతు ఇచ్చామని గుర్తుకు చేశారు. పోటీ పరీక్షల్లో ఉర్దూ భాషను పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ముస్లింలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉర్దూ ప్రస్తావన లేదన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని గెలిచిన పార్టీ, ప్రతిపక్ష పార్టీలు ప్రజల కోసం పనిచేయాలని తెలిపారు. పాతబస్తీలో అభివృద్ధికి సీఎం సమీక్ష చేయాలని కోరారు. గవర్నర్ ప్రసంగం మ్నొత్తం కాంగ్రెస్ హామీల గురించే చదివారని మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోకు చట్టబద్ధం లేకుంటే దానికి విలువ ఉండదని తెలియజేశారు. చాలా హామీలు ఇచ్చారని కానీ ఆరు హామీల గురించే మాట్లాడుతున్నారని తెలియజేశారు. ప్రజావాణి పేరిట పబ్లిసిటీ చేస్తే బీజేపీ సహించదని అన్నారు. ప్రతిరోజు ప్రజావాణి ఉంటుందని చెప్పి ఇప్పుడు వారంలో రెండు రోజులే అని అంటున్నారని ప్రశ్నించారు. అప్పులను చూపించి హామీలు అమలు చేయకుండా ఉంటే సహించేది లేదన్నారు. హామీలు ఎలా అమలు చేస్తారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల కోసం అప్పులు చేశామని కేటీఆర్ తెలిపారు. 24 గంటల కరెంట్ కోసం అప్పులు చేశామని కేంద్రంపై పోరాడటానికి కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని అన్నారు. ప్యానల్ స్పీకర్ల పేర్లను ప్రకటించిన సభాపతి ప్రసాద్ కుమార్‌ప్యానల్ స్పీకర్లుగా రేవూరి ప్రకాష్‌రెడ్డి, బాలూ నాయక్ పేర్లను సభాపతి ప్రసాద్ కుమార్ ప్రకటించారు.? ప్యానల్ స్పీకర్లుగా కౌసర్ మొయియుద్దీన్, కూనంనేని సాంబశివరావు పేర్లను సభాపతి ప్రసాద్ కుమార్ ప్రకటించారు.మా పాలనలో అప్పులు గురించే చెప్తున్నారని మేము సృష్టించిన ఆస్తుల గురించి చెప్పట్లేదని కేటీఆర్ అన్నారు. ఒక్క సంవత్సరం కూడా క్రాప్ హాలీడే ఇవ్వని ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. ఎన్‌కౌంటర్ పేరిట హత్యలు చేసింది ఎవరో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఆనాడు చర్చల కోసం నక్సలైట్లను పిలిచి చంపింది ఎవరో చెప్పాలని అన్నారు. విద్యుత్ రంగం గురించి చాలా చెప్పారని పదేళ్ల పాలన గురించి శ్వేతపత్రం విడుదల చేశామని తెలిపారు. ట్రాన్స్‌కో ఆస్తులు రూ.24,470 కోట్లు, జెన్‌కోరూ.53,963 కోట్లు సృష్టించామని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరాతున్నామని అన్నారు. రాష్ట్రంలో అప్పుల కంటే ఆస్తులు ఎక్కువగా ఉన్నాయన్నారు.



రూ.1.37,571 కోట్ల ఆస్తులు సృష్టించామని తెలిపారు. విద్యుత్ ప్లాంట్లు కట్టడం తప్పా అప్పులు చూపించి గృహజ్యోతి పథకం నుంచి తప్పుకోవాలని చూస్తున్నారని తెలిపారు. విద్యుత్ వినియోగంలో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందన్నారు తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి కాకుండా దిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారని కేటీఆర్ అన్నారు. పదేళ్లలో మహబూబ్‌నగర్‌లో వలసలు ఆగిపోయాయని తెలిపారు. ఎన్ఆర్ఐలకు టికెట్లు అమ్ముకున్నది ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలను అమలు చేయాలని అన్నారు. మేము స్వాగతిస్తాం కోటిన్నర మంది మహిళల ఖాతాలో రూ.2,500 వేస్తారన్నారని రూ.2,500 ఖాతాలో ఎప్పుడు వేస్తారో అని మహిళలు వేచిచూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన చూసి ప్రజలు తీర్పు ఇచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రతిపక్ష సభ్యులు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చించాలని తెలిపారు. గతంలో ఆరుగురు మంత్రులు 14 నెలల్లో రాజీనామా చేశామని హరీశ్?రావు అన్నారు. పులిచింతల ఆపకపోవడం వల్లే కేబినెట్ నుంచి వైదొలుగుతున్నామని రాజీనామా చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ పాలనలో గురించి చెబుతామని కేటీఆర్ అన్నారు. ఇందిరమ్మ పేరు అవసరం వచ్చినప్పుడు తలుచుకుంటాం అంటే కుదరదని తెలిపారు. గత 10 ఏళ్ల పాలన గురించి చెబుతామని, కాంగ్రెస్ సభ్యులు మిడిసిపడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా కట్టిన వ్యవస్థలు, సంస్థలను ధ్వంసం చేశారని భట్టి విక్రమార్క ఆరోపించారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేసినా స్వీకరిస్తామని అన్నారు. తెలంగాణను రూ.5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని భట్టి విక్రమార్క విమర్శించారు. గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని కేటీఆర్ అన్నారు. గవర్నర్ ప్రసంగంలో సత్యదూరమైన మాటలు కనిపించాయని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న తాము ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. ప్రజల తరపున గొంతు విపుతామని చెప్పారు. గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు ఉన్నాయని ఆరోపించారు. గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేదు, మంచినీటి సమస్యలు ఉండేవని విమర్శించారు. నల్గొండలో ఫ్లోరైడ్ బాధలు, దేవరకొండలో పసిపిల్లల అమ్మకాలు, పాతబస్తీలో మైనార్టీ తీరని బాలికల వివాహాలు, మహబూబ్‌నగర్‌లో గంజి కేంద్రాలు ఉన్నాయని కేటీఆర్ వివరించారు. రాష్ట్రంలో పలు గ్రామాల్లో మంచినీటి సమస్య ఉందని స్థానికులు చెబుతున్నారని ఎమ్మెల్యే వినోద్ తెలిపారు. సింగరేణి కారుణ్య నియామకాల్లో అవకతవకలు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో చాలా అప్పులు చేశారని ఆయన ఆరోపించారు.మిషన్ భగీరథ పథకం కూడా కమీషన్ల ప్రాజెక్టే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. అన్ని వసతులు ఉన్నా రామగుండం కాదని యాదాద్రిలో పవర్ ప్లాంట్ పెట్టారని విమర్శించారు. విద్యుత్ విభాగంలో రూ.80,000ల కోట్లు అప్పులు ఉన్నాయని చెప్పారు. కాళేశ్వరం, మిషన్ భగీరథపై విచారణ జరిపించాలని అన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్రం అంటోందని జీవన్‌రెడ్డి తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై భారం పడకుండా గుత్తేదారుతో కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరించాలని అన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు సత్వరం పూర్తి చేయాలని, కేంద్రం వివక్ష వల్ల జాతీయ హోదా సాధించలేకపోయామని పేర్కొన్నారు. కృష్ణానదిపై ఏపీ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం అడ్డుకోవాలన్నారు. కృష్ణా జలాలు కాపాడుకోవడంలో గత ప్రభుత్వం తరహాలో ఉదాసీనత తగదని వివరించారు. సాగు నీరు హక్కులు కాపాడటంలో కేసీఆర్ విఫలమయ్యారని, కమీషన్ల కోసమే మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టారని ఆరోపించారు. మిషన్ భగీరథ అక్రమాలపై కూడా విచారణ జరిపించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు హామీలు నెరవేర్చామని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాలు కల్పించామని చెప్పారు. ఉచిత ప్రయాణాల కోసం రూ.374 కోట్లు విడుదల చేశామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో వికారాబాద్ జిల్లాలో పేద ప్రజలకు ఇళ్లు కట్టించలేదని ఆరోపించారు. త్వరలో గృహజ్యోతి కార్యక్రమం ప్రారంభిస్తామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది.

# ఐదోరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

## ప్రభుత్వం నిర్లక్ష్యంపై నేతల మండిపాటు◆సమస్యల పరిష్కారంలో శ్రద్ధలేదని విమర్శలు



**విజయవాడ, డిసెంబర్ 16 (సమ సమాజం):** అంగన్‌వాడీల సమ్మె మరింత ఉదృతంగా సాగుతుంది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న అంగన్వాడీలు సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. మొదటి రోజు నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయని అంగన్‌వాడీ సంఘాలు ఇప్పటికే ప్రకటించాయి. మూడుసార్లు చర్చలు జరిపినా పురోగతి లేదని, ప్రభుత్వం మొండి వైఖరితో ఉందనీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. సమస్యలు న్యాయమైనవే పరిష్కరించకుండా సహనాన్ని పరీక్షించొద్దు అంటూ ప్రభుత్వానికి అంగన్వాడీలు అల్టిమేటమ్ జారీ చేశారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారం ఐదోరోజుకు చేరుకుంది రోజు రోజుకు వివిధ రూపాలలో అంగన్వాడీలు జనాల మద్దతు కూడగట్టుకుంటూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. శనివారం ఆదోని పట్టణంలో దుకాణాల ముందు బిక్షటన చేస్తూ అంగన్వాడీలు నిరసన చేపట్టారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాచుటీ ఇవ్వాలని కోరుతున్న సీఎం జగన్ పట్టించుకోవడంలేదని యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ తెలిపారు. పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తామన్నారు. తమ పట్ల కనికరం చూపకుండా సెంటర్లను తాళాలు పగలగొట్టి ఓపెన్ చేయించడం సమంజసం కాదన్నారు. ఉద్యమాన్ని నేరగారించేందుకు ఎన్ని కుయుక్తులు చేసిన ముందుకు సాగుతాం అన్నారు. కశింకోటలో అంగన్వాడి కార్యకర్తలు 5 ఐదో రోజు సమ్మె శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సిఐటీయు అధ్యక్షులు శంకరరావు ముఖ్యంగా అతిధిగా పాల్గొన్నారు. అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. 26000 పెంచాలని డిమాండ్ చేశారు. ముందుగా ఎమ్మెల్సీ బాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కౌలు రై సంఘం జిల్లా కోశాధికారి తెళ్ళియి బాబు జిల్లా సిఐటియు నాయకులు డి శ్రీనివాస రావు ఐద్వా జిల్లా నాయకురాలు డిడి వరలక్ష్మి ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు తనుజ తనుజ వరలక్ష్మి వరలక్ష్మి కాసులమ్మ పాల్గొన్నారు. అంగన్వాడి కార్యకర్త సమ్మకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గ కమిటీ సభ్యుడు కోటేశ్వరరావు న్యాయవాది శ్రీనివాసరావు కత్తిరి శ్రీధర్ పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చి త్రపటానికి అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు, వివిధ కార్మిక సంఘాల నాయకులు శనివారం ఉంగుటూరులో నివాళులు అర్పించారు. అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మె శిబిరం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాబ్జి చేసిన పోరాట ఉద్యమాలను ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగరాజు వివరించారు. కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కొర్ని అప్పారావు అంగన్వాడీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అల్లూరి జిల్లా మారేడు మిల్లిలో తమ సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు కొనసాగిస్తున్న సమ్మె శనివారంతో ఐదో రోజుకు చేరింది. ఈరోజు ఉదయం మారేడుమిల్లి మండలంలోని అంగన్వాడీలు సమ్మె ప్రారంభానికి ముందుగా ఎమ్మెల్సీ షేక్ షాబ్జికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి మండలం అంగన్వాడి, మినీ అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అంగన్వాడి వర్కర్లు చేపట్టిన సమ్మెను అణిచివేయాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు.అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఆత్మకూరు మండల కేంద్రాలలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె 5వ రోజు కొనసాగించారు. తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడీలు సమస్యల సాధన కోసం వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సిఐటియు జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ 5 రోజులు పాటు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు విధులు నిర్వహించకపోతే రాష్ట్రవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని వారితో వెట్టి చాకిరీ చేయించుకోవడం మానుకొని వారి న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను అణిచివేసేందుకు కుట్ర పడడం సమంజసం కాదన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని అంతేకాకుండా అంగన్వాడీ వర్కర్లను హెల్పర్లను భయాందోళన గురి చేసే విధంగా ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీలు ఏపీఎంలు పోలీసులు సచివాలయ సిబ్బందితో అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొట్టి నిరంకుశంగా పాలన సాగిస్తే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. మండల స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారులు వారికి కేటాయించిన పనులు చేయలేక సతమతమవుతుంటే కలెక్టర్లు ఒత్తిడితో అంగన్వాడి సెంటర్లను నిర్వహించాలని ఉద్యోగులను మానసికంగా ఒత్తిడికి గురి చేసి ఇబ్బందులను సృష్టించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని,గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అ÷–దదెలు,టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని,ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి,రాజకీయ జోక్యాన్ని నివారించాలని,మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు,ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలనుండి జగన్ ప్రభుత్వం దూరం పెట్టిందని, జీతాలు చెల్లించేటప్పుడు మాత్రం మీకు ప్రభుత్వానికి సంబంధం లేదంటూ వ్యవహరిస్తుందని విమర్శించారు. పిల్లలకు, బాలింతలకు నాణ్యతలేని బాలామృతం, గుడ్లు, చిక్కీలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం మానేసి, విజిట్ల పేరుతో ఫుడ్ కమిషనర్, అధికారులు అంగన్వాడీలను వేధిస్తున్నారన్నారు. ఫేస్ రికగ్నైజేషన్ యాప్ (ఎఫ్.ఆర్.ఎస్) వచ్చాక అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం పని పక్కకుపోయి బాలింతలు చుట్టూ ఇళ్లకు, హాస్పిటల్స్ చుట్టూ అంగన్వాడీలు తిరగాల్సివస్తుందన్నారు.తక్షణ అన్ని యపులను కలిపి ఒకే యాప్ చేయాలన్నారు. 2017 నుండి టీఏ బిల్లులు చెల్లించికపోతే ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. ఆయాల ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం పెరిగిపోయి ప్రభుత్వ నిబంధనల అమలుకోసం ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలియచేశారు. పక్కనున్న రాష్ట్రాలలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిన కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలు అధికారాలు కోల్పోవాల్సిన పరిస్థితినీ గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలని లేనిపక్షంలో రాజ్యాంగం కల్పించిన పోరాడే హక్కుద్వారా సమస్యలను పరిష్కరించుకుంటా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాంగ్రెస్ 50 ఏళ్ల పాలన అంటూ కెటిఆర్ విమర్శలు



(మొదటి పేజి తరువాయి) **హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనపై కెటిఆర్ ప్రస్తావించగా డిప్యూటి సిఎం భట్టి, పొన్నం ప్రభాకర్‌లు అడ్డుకున్నారు. తెలంగ్యాణ ఏర్పడ్డ పదేళ్ల గురించి ఇక్కడ చర్చ చేయాలన్నారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేచి కెటిఆర్ వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగం పూర్తిగా తప్పులతడకే అని.. తాము ఎప్పటికీ ప్రజాపక్షమే తెలంగాణ పక్షమే.. కాంగ్రెస్ ఎప్పటికీ విపక్షమే అన్న కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్ మండిపడ్డారు. కేటీఆర్‌ను ఎన్ఆర్ఐ అంటూ సెటైర్ విసిరారు. కొంతమంది ఎన్ఆర్ఐలకు ప్రజాస్వామ్యం గురించి చెప్పినా అర్థం కాదన్నారు. అచ్చోసిన ఆంబోతులా పోడియంకు వస్తాం అంటే సరికాదన్నారు. పోతిరెడ్డిపాడుకు పొక్క పెట్టినరోజు మాట్లాడిన నాయకుడు పీజేఆర్ తమ నేత అని చెప్పుకొచ్చారు. చీమలు పెట్టిన పుట్టలో జొర్రినట్టు కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చారని వ్యాఖ్యలు చేశారు. కేకే మహేందర్ రెడ్డికి అన్యాయం చేశారన్నారు. గత పాలన గూర్చి మాట్లదుడామంటే ఒక రోజంతా చర్చ పెడదామన్నారు. గత పాలనలో పాపం ఉందంటే ఆనాటి పాలకుల్లో చాలా మంది ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని తెలిపారు. కేసీఆర్‌కు యూత్ కాంగ్రెస్ నాయకుడిగా అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. కేసీఆర్‌కు సింగిల్ విండో ఎన్నికలలో పోటీచేసే అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవన్నారు. ప్రతి పక్షాలను గౌరవించే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతుకుందు ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ తమిళిసై ప్రసంగం పూర్తిగా తప్పులతడకగా ఉందన్నారు. సభ్యుడిగా దీనికి తాను సిగ్గుపడుతున్నా నన్నారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన వారి మీద నెపాన్ని నెడుతున్నారని విమర్శించారు. దీన్ని తాను ఖండిస్తున్నానన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఒక్కటి కూడా వాస్తవం లేదన్నారు. తాము ఎప్పటికీ ప్రజాపక్షమే... అలాగే తెలంగాణ పక్షమేనన్నారు.. కాంగ్రెస్ ఎప్పటికీ విపక్షమేనన్నారు. కేటీఆర్ ప్రసంగాన్ని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ పాలన పైన పటారం లోన లొటారం అన్నట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 ఏళ్ల పాలన గుర్తుచేస్తున్న వారికి అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం గురించి చెప్పాలని కేటీఆర్ సభలో చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం జరిగిన అరాచకాలను కూడా గుర్తు చేసుకోవాలన్నారు. ప్రగతి భవన్‌కు వెళ్లి అక్కడ కేసీఆర్ పేరుపై మట్టి పూసినట్టుగా చరిత్రను చెరిపేయలేమన్నారు. వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయన్నారు. తెలంగాణకు కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. తెలంగాణ తల్లి సంకెళ్లను తెంచిన కొడుకు కేసీఆర్ అంటూ అభిప్రాయపడ్డారు. గవర్నర్ చెప్పినట్టు మార్పు మొదలైంది నిర్బంధం పోయిందన్నారని వారి అన్నట్టుగానే 2014 జూన్ రెండు నాడే నిర్బంధం పోయిందని గుర్తు చేశారు. శ్రీ శ్రీ చెప్పినట్టు బానిసకొక బానిసకొక బానిస అన్నట్టు తెలంగాణను పీడించిన వాళ్లు పోయినా వారిని తలుచుకునే వాళ్లు మాత్రం ఇక్కడే ఉన్నారని ఎద్దేవా చేశారు. తాము 39 మంది, వాళ్లు 65 మంది ఉన్నారని మిడిసి పడుతున్నారని ఇది మంచిది కాదన్నారు. వాళ్లకు తమకు మధ్య తేడా 1.85 ఓటు మాత్రమే అన్నారు. దీనికే ఈ మాత్రం మిడిసిపాటు వద్దని చెప్పారు. కేటీఆర్‌కు కౌంటర్‌గా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కొంతమంది ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అర్థం అవగాహన కాదు అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో 49కి సున్నా విలువ ఉంటుందని... 51 శాతానికి 100 శాతం వాల్యూ ఉంటుందని అభిప్రాయపడ్డారు. 51 శాతం ఉన్న వాళ్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని... 49 శాతం ఉన్న వాళ్లు ప్రతిపక్షంగా కూర్చొని ప్రభుత్వం చేసే నిర్ణయాలను సహేతుకంగా విశ్లేషించి సలహాలు సూచనలు ఇస్తారు. ప్రభుత్వం పెడచెవిన పెడితే నిరసనలు చేపడతారు. అవసరమైతే అమరణ దీక్షలు చేస్తారు. ఆ స్పిరిట్‌ను తీసుకోకుండా వాళ్లు 65 మంది ఉన్నారు... మేము 39 మంది ఉన్నాం మేం పోడియంలోకి వచ్చి కుస్తీలు వచ్చిన కొట్లాడతామంటే ఇక్కడ కుదరదు అన్నారు. ఇలాంటి భాష వాళ్ల గౌరవానికి సభను నడిపించడానికి బాగోదన్నారు. గత పాలనలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా కేసీఆర్‌కు అవకాశం ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సింగిల్ విండో డైరెక్టర్‌గా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఓడిపోయింది కేసీఆర్. గత పాలనలో ఎంపీగా గెలిపించిందే కాంగ్రెస్ పార్టీ, షిప్పింగ్ మినిస్టీ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆ తర్వాత కేసీఆర్‌కు కార్మిక శాఖ మంత్రిగా చేసింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన హరీష్‌ను ఎమ్మెల్యే కాకుండానే మంత్రి పదవి ఇచ్చి తర్వాత ఎమ్మెల్యేగా గెలిపించిందని కాంగ్రెస్ పార్టీ అన్నారు. పోతిరెడ్డి పాడు విషయంలో కొట్లాడింది పీజేఆర్ మాత్రమే అన్నారు. సొంత పార్టీ ప్రభుత్వం ఉన్నా తెలంగాణ ప్రజల హక్కుల కోసం పీ జనార్దన్ రెడ్డి పోరాడారు. ఇక్కడ ఉన్న వాళ్లు ఎవరూ మాట్లాడలేదన్నారు. కేసీఆర్ గురువు చంద్రబాబు పార్టీతో పొత్తు పెట్టుకొని కేటీఆర్ గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారని ఎత్తిపొడిచారు. చీమలు పెట్టినపుట్టలో పాములు దూరినట్టు కేకే మహేందర్‌రెడ్డి పార్టీని బలోపేతం చేస్తే అక్కడకు ఎన్ఆర్ఐ కోటాలో ఇక్కడకు వచ్చి టికెట్ తీసుకొని కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారు. మహేందర్ రెడ్డికి అన్యాయం చేశారని అన్నారు. గతం గురించి చర్చింలానే ఆలోచన ఉంటే ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసుకొని 2014 జూన్ 2 కంటే ముందు అంశాలపై సమగ్రంగా చర్చిద్దామన్నారు. ఇప్పుడు తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత పరిస్థితులపై చర్చిస్తున్నామని దానికే కట్టుబడాలని సూచించారు. గవర్నర్ ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఉందని అంటున్నారు. మంత్రివర్గం ఆమోదం చేసిన తర్వాత ఇచ్చిన స్క్రిప్టునే చదువుతారని అందరికీ తెలిసిందే. గతంలో పాలనలో కీలక పాత్ర పోషించిన వారు కూడా ఇలా విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. 9 ఏళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసంపై చర్చిద్దామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కలిసి రావాలంటే చర్చలో పాల్గొనాలని సూచించారు. అంతేకానీ పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవు అన్నారు. ఎప్పటి నుంచో ఈ శాపనార్థాలు చూస్తున్నామన్నారు. పాలక పక్షంగా విజన్ డాక్యుమెంట్‌ను సభలో పెట్టామని... దానిపై సలహాలు సూచనలు ఇవ్వాలని హితవుపలికారు.

# వాస్తవ విరుద్ధంగా గవర్నర్ ప్రసంగం

## హామీలపై అనుమానాలు కలుగుతున్నాయి: లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై ప్రసంగం వాస్తవాలకు దూరంగా ఉందని బిజెపి ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. కేవలం పొగడ్తల కోసం కాంగ్రెస్ పార్టీ పాకులాడిందని, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా స్పష్టత లేకుండా గవర్నర్ ప్రసంగం రూపొందించారన్నారు. గవర్నర్ ప్రసంగం చూస్తే హామీల అమలుపై అనుమానాలు ఉన్నాయన్నారు. తమ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలకు నిధులు ఎలా తెస్తారో స్పష్టత లేదని, గవర్నర్ ప్రసంగంలో రైతు రుణమాఫీ, రైతుబంధు మాటల ప్రస్తావన లేదన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీపై ప్రకటన చేస్తామని గొప్పగా చెప్పి సభలో మాత్రం ఆ విషయం విస్మరించారని విమర్శించారు. హామీల అమలుకు కొత్త ప్రభుత్వానికి వంద రోజులు సమయం ఇస్తామని, తరువాత ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు పెరుగుతున్న చలి తీవ్రత

**వరంగల్, డిసెంబర్ 16 (సమసమాజం):** తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోతున్నాయి. చలి విపరీతంగా పెరుగుతోంది. పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా నమోదవుతున్నాయి. తాజాగా తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. రాగల రెండు, మూడు రోజులు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వారు అంచనా వేశారు. ఈ రోజు కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా రెండ్రోజులు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఎలాంటి వాతావరణ హెచ్చరికలను జారీ చేయలేదు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 27 డిగ్రీలు, 15 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 4 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో తూర్పు, ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 27.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 14.7 డిగ్రీలుగా నమోదైంది. 72 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. నైరుతి బంగాళాఖాతం, దానిని ఆనుకొని ఉన్న భూమధ్య రేఖా ప్రాంతంలోని హిందూ మహాసముద్రం మీద ఒక ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య లేదా తూర్పు గాలులు వీయనున్నట్లు తెలిపారు. దక్షిణ కోస్తా ఆంధ్రలో నేడు రేపు, తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. ఎల్లుండి తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని.. ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపారు. ఉత్తర కోస్తాంధ్రలో రేపు వాతావరణం పొడిగా ఉండగా.. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# జీడిమెట్లలో భారీగా గంజాయి స్వాధీనం




**హైదరాబాద్, డిసెంబర్ 16 (సమ సమాజం):** మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పీఎస్ పరిధిలో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. లారీలో నర్సరీ మొక్కలు చాటున గంజాయిని తరలిస్తున్న ముఠాను బాలానగర్ ఎస్వోటీ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు డీసిఎంలో నర్సరీ మొక్కల చాటున గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో.. షాపూర్ నగర్ సబ్ స్టేషన్ దగ్గర గంజాయిని తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.లారీలో ప్యాకెట్లలలో ప్యాక్ చేసిన 400 కేజీల ఎండు గంజాయి పోలీసులు పట్టుకున్నారు. అనంతరం లారీని, రెండు సెల్ ఫోన్స్, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఎస్వోటీ పోలీసులు.. జీడిమెట్ల పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసుల విచారణలో నిందితులు ఒరిస్సాకు చెందిన బబ్లూ ఆలియాస్ కృష్ణ (23), మహారాష్ట్రకు చెందిన గోవింద్ పటిదార్(42) వీరు డ్రైవర్, క్లీనర్ గా చెలామని అవుతున్న గంజాయి స్మగ్లర్లుగా గుర్తించారు. వీరు రాజమండ్రి నుండి గంజాయిని లారీలో లోడ్ చేసి పైన నర్సరీ మొక్కలను ఉంచి మహారాష్ట్రకు గంజాయిని సరఫరా చేసి అక్కడ అరవింద్, బబ్లూకు అందచేస్తున్నట్లు నిందితుల విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 1 కోటి రూపాయలు వరకు ఉంటుందని.. నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లు బాలనగర్ డీసీపీ శ్రీనివాస రావు అన్నారు


# నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణం

## మోడీ విధానాలతో యువతలో నిరాశ•లోక్‌సభ దాడి ఘటనపై రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (సమ సమాజం):** దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వల్లే పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనకు కారణమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ మేరకు ఘటనపై స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వల్లే ఈ ఘటనకు కారణమని ఆయన శనివారం ఆరోపణలు గుప్పించారు. లోక్‌సభలో భద్రతా ఉల్లంఘన జరగడానికి నిరుద్యోగం, ద్రవ్యోల్బణం కారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ విధానాల వల్ల దేశ ప్రజలకు ఉపాధి దొరకడం లేదని రాహుల్ గాంధీ విలేకరులతో అన్నారు. ఆ తర్వాత ఎక్స్ వేదికగా కూడా ఆయన కేంద్రంపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష సభ్యులు ఈ సంఘటనను రాజకీయం చేయలేదని, తాము దీనిని ఉగ్రదాడి అని పిలవలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పక్షం నుండి భద్రత విషయంలో అస్పష్టమైన లోపంపై తమ ఆందోళనలను మాత్రమే ముందుంచామని చెప్పుకొచ్చారు. అసలు ఉద్యోగాలు ఎక్కడున్నాయి? ఉద్యోగ అవకాశాలు లేక యువత నిరాశలో ఉంది. ఈ సమస్యపై మనం దృష్టి పెట్టాలి, యువతకు ఉద్యోగాలివ్వాలి. లోక్‌సభలో కచ్చితంగా భద్రతా లోపం ఉంది. కానీ దీని వెనుక ప్రధాన కారణం, దేశంలోని అతిపెద్ద సమస్య నిరుద్యోగం' అని తన ఎక్స్ ఖాతాలో రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. వ్యాఖ్యలపై బీజేపీ కూడా గట్టిగానే బదులిచ్చింది. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాల్వియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'రాహుల్ గాంధీ ఎప్పుడూ నిరాశపరచడు. అతనెప్పుడూ చెత్త మాటలే మాట్లాడుతుంటాడు. రికార్డ్స్ ప్రకారం.. మన భారతదేశంలో 3.2? మాత్రమే నిరుద్యోగం ఉంది. ఇది ఆరేళ్లలో కనిష్ట స్థాయి' అని రాసుకొచ్చారు. ఇలాంటి అనవసరమైన ఆరోపణలు చేయకుండా.. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనకు పాల్పడిన నిందితులతో తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ (ఎం), కాంగ్రెస్‌తో ఉన్న సన్నిహిత సంబంధాలపై రాహుల్ గాంధీ, ఇండియా కూటమి సభ్యులు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# లోక్‌సభ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా లేఖ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (సమ సమాజం):** పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై ఎంపీలందరికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా లేఖ రాశారు. డిసెంబర్ 13న పార్లమెంట్ భవనం లోపల ఇద్దరు నిరసనకారులు గ్యాస్ డబ్బాలతో పొగను వెదజల్లిన విషయం తెలిసిదే.. ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా సీరియస్‌గా తీసుకున్నారు. కాగా.. ఈ ఘటనపై లోతైన విచారణ కోసం ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేశామని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో భద్రతకు సంబంధించిన పలు అంశాలను సమీక్షించి హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేసినట్టు లేఖలో పేర్కొన్నారు. భవిష్యత్‌లో సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా పక్కా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని స్పీకర్ ఓం బిర్లా లేఖలో తెలిపారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in